# వేతన సవరణ

# 17-11-2009న జరిగిన చర్చలలో సాధించిన విజయం

1) వేతన సవరణ కాలపరిమితి 10 సంవత్సరాలు వుండాల్సిందే అని గతంలో అనుసరించిన వైఖరిని మేనేజ్‌మెంటు విరమించుకుంది. ఎగ్జిక్యూటివ్స్‌కు వేతన సవరణ కాలపరిమితిని ఏ విధంగా నిర్ణయిస్తారో నాన్ ఎగ్జిక్యూటివ్స్‌కు కూడా దానినే అమలు చేసేందుకు మేనేజ్‌మెంటు అంగీకరించింది. (5 సం॥ల కాలపరిమితి కోరుతూ మనం సమ్మె చేసినందుకే ఇది సాధ్యమయింది.)

2) ఎగ్జిక్యూటివ్స్‌తో సమంగా పే + 68.8% డి.ఎ. పై 30% ఫిట్‌మెంట్ బెనిఫిట్ ఇచ్చేందుకు మేనేజ్‌మెంటు అంగీకరించింది. ఇంతేగాక పే + 78.2% డి.ఎ. పై 30% ఫిట్‌మెంట్ బెనిఫిట్ ఇచ్చే విషయంలో ఎగ్జిక్యూటివ్స్ మరియు నాన్ ఎగ్జిక్యూటివ్స్‌కు వర్తించే విధంగా నిర్ణయం తీసుకునేందుకు అంగీకరించింది. (పే + 78.2% డి.ఎ.పై 30% ఫిట్‌మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని మనం సమ్మె చేసినందున ఇది సాధ్యమయింది.)

3) ఎగ్జిక్యూటివ్స్‌తో సమంగా బేసిక్ పేలో 3% ఇంక్రిమెంటు ఇస్తానని మేనేజ్‌మెంట్ అన్నది.

ఇక పే స్కేల్సు మరియు అలవెన్సులపై చర్చ జరగాలి. పే స్కేల్సు పై రేపు (19-11-2009న) చర్చ జరుగుతుంది.

19, 20 ఆగస్టు 2009 రెండు రోజుల సమ్మెలో పాల్గొని ఈ ఘన విజయం సాధించేందుకు తోడ్పడిన అందరికీ అభినందనలు.

**బి.ఎస్.ఎన్.ఎల్. ఎంప్లాయీస్ యూనియన్**

**........................................ జిల్లా శాఖ**